# Model Question Paper

aglasem.com

**Class: I Year PUC**
**Subject: Telugu (05)** — **Maximum Marks: 80**
**Time: 3.00 hours** — **No. of Questions: 50**

---

**సూచన: విభాగము 'ఎ' నందలి ప్రశ్నలకు మొదటిసారిగా రాసిన సమాధానమును మాత్రమే పరిగణించబడును.**

## ఎ - విభాగం

**I. a) క్రింది వాటికి సరైన సమాధానములు వ్రాయండి. (10x1=10)**

1. జాషువా క్రింది పాఠ్యభాగ కవి?

(ఎ) హంపీ క్షేత్రం (బి) బుద్ధిబలం (సి) గోదావరి (డి) హనుమత్సందేశం

2. కుంతి కుమారి తనయుడు _______ ?

(ఎ) కర్ణుడు (బి) భీముడు (సి) అర్జునుడు (డి) కుశుడు

3. మత్స్యగంధికి గల మరో పేరు ________

ఎ) సీత (బి) సావిత్రి (సి) అనసూయ (డి) యోజనగ్రంధి

4. దక్షిణాంగూష్ఠం అనగా నేమి?

(ఎ) కుడిచేతి బ్రొటనవేలు (బి) ఎడమచేతి బ్రొటనవేలు (సి) కాలివేలు (డి) అరచేయి

5. విజయలక్ష్మి క్రింది వ్యాసాన్ని రచించారు?

ఎ) సౌరశక్తి (బి) నిగమశర్మ (సి) వివేకానందుడు (డి) కన్యక

6. మొల్ల శతాబ్దకాలం?

(ఎ) 15 (బి) 16 (సి) 17 (డి) 18

7. ఏకలవ్యుడి పాఠ్యభాగ రచయిత ఎవరు?

(ఎ) తిక్కన (బి) ఎర్రన (సి) నన్నయ (డి) గుఱ్ఱం జాషువా

8. కన్యకపై ఎవరు దౌర్జన్యం చూసారు?

(ఎ) సిపాయి (బి) సైనికుడు (సి) రాజు (డి) మంత్రి

9. వ్యాసమహర్షి తండ్రి _______?

(ఎ) వాలి (బి) పరాశరుడు (సి) సుగ్రీవుడు (డి) రాముడు

10. వివేకానందుడి అసలు పేరు?

(ఎ) వీరేశ్వర (బి) ఈశ్వర (సి) నరేశ్వర (డి) జగదీశ్వర

aglasem.com

**b) ఈ క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి:** **(5x1=5)**

[ఆంజనేయుడు, 1985, ఉంగరం, అశ్వపతి, ఉపనిషత్ బ్రహ్మ, 1895]

11. రాముడు సీతమ్మకు పంపిన గుర్తు .........................

12. సుగ్రీవుని మంత్రి ...................................................

13. అడవి బాపిరాజు జనన సంవత్సరము ....................................

14. సావిత్రి ఎవరి కుమార్తె ..................................

15. త్యాగయ్యను కంచికి రమ్మని పిలిచింది ..........................................

**II. ఈ గద్యాన్ని చదవి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **(5x1=5)**

కర్నూలు జిల్లాలోని అహోబలానికే 'అహోబిలం' అని కూడ పేరు. ఇది వైష్ణవులకు ప్రధానక్షేత్రం. ఇక్కడే హిరణ్యకశిపుడు పరిపాలించాడు. ప్రహ్లాదుణ్ణి హింసించాడు. విష్ణువు నరసింహరూపంతో ఉగ్రస్తంభంలో ఆవిర్భవించింది ఇక్కడే. భవనాశినీ తీరంలో, నరసింహస్వామి తొమ్మిది రూపాలతో వెలసి వున్నాడు. ఈ క్షేత్రం నల్లమల అడవులలో ఉంది. ఈ అడవి చిరుతపులులకు, సింహాలకు ప్రసిద్ధి. అన్నమాచార్యుడు ఈ అడవులలో నిర్భయంగా నడిచి వెళ్ళాడు. ఇక్కడ దిగువ అహోబిలం, ఎగువ అహోబిలం అని రెండు ఉన్నాయి. దిగువన ప్రహ్లాదవరదుడనే పేరుతో, ఎగువన ఉగ్రనరసింహరూపంతో స్వామి ఆవిర్భవించి ఉన్నాడు. అన్నమాచార్యుడు ఈ దివ్య ముర్తులను కీర్తించాడు.

**ప్రశ్నలు:-**

16. అహోబిలానికి మరొక పేరేమి?

17. అహోబిలంలో ఉన్న పుణ్య తీర్థమేది?

18. అహోబిలం ఏ జిల్లాలో, ఏ అడవులలో ఉంది?

19. ఈ అడవి దేనికి ప్రసిద్ధి?

20. అహోబిలం నృసింహస్వామిని కీర్తించిన వారెవరు?

**III. ఈ క్రింది వానిలో రెండింటిని విడదీసి, సంధి పేరు సూత్రము రాయండి.** **(2x2=4)**

21. రాముడతడు

22. వాడుసేసెను

23. మీఅమ్మ

24. ఔరౌర

aglasem.com

**IV. క్రింది వానిలో మూడింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి.** **(3x3=9)**

25. అస్త్ర విద్యా రహస్యంబు లర్థి పడసె!

26. ఉప్పొంగి పోయింది గోదావరి!

27. రమ్మన్నన్ చనుదెంచెదన్ క్షణమునన్!

28. వంతు నీ పాలం బడియె!

29. కాయకష్టములందుచ్చ నీచములు లేవు!

**V. క్రింది వానిలో రెండింటికి సొంతవాక్యాలు రాయండి.** **(2x3=6)**

30. కనువిప్పు.

31. ఉడుతాభక్తి.

32. కంటికి రెప్పలాగ.

33. గగనకుసుమం.

**VI. క్రింది వానిలో మూడింటికి సమాధానాలు రాయండి.** **(3x4=12)**

34. సీత ఎదుట నిలిచి హనుమంతుడు ఏమని పలికాడు?

35. కుంతి పెట్టెను అమర్చటానికి ఏమేమి చేసింది?

36. వ్యాసుని గురించి పరాశరుడు ఏమని చెప్పను?

37. వ్యవసాయరంగంలో సౌరశక్తి ఎలా ఉపయోగపడుతుంది?

38. హంపీ క్షేత్రాన్ని గురించి వివరించండి?

**VII. క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగము లేకుండా పూరించండి.** **(1x3=3)**

39. నీవిభుడబ్ధిదాటి ...................... నిజంబు నమ్ముమా!

40. అది రమణీయ పుష్పవన .................... క్రిందకు మెట్ల మీదుగన్!

aglasem.com

**VIII. క్రింది పద్యాలలో ఒకదానికి భావం రాయండి.** **(1x3=3)**

41. లావొక్కింతయు లేదు ధైర్యము విలోలం బయ్యెబ్రాణంబులున్
ఠావుల్ దప్పెను, మూర్ఛవచ్చె దనువున్ డస్సెన్, శ్రమంబయ్యెడిన్
నీవే తప్ప నితః పరం బెఱుగ మన్నింపందగున్ దీనునిన్
రావేయీశ్వరా! కావవేవరద! సంరక్షింపు భద్రాత్మకా!

42. హంపీ క్షేత్రము చూచి పోవలయు నమ్మా తెల్గు రాజ్యంపు సై
లింపశ్రీల కొకానొకప్పుడది కేళీరంగ మేత ద్రుమా
శంపావల్లరు లాటిపోయిన ప్రదేశంబందు నీ బందుగుల్
కొంపల్గట్టి నివాసముండెదరు నీకుం గూర్తురానందమున్

**IX. క్రింది పద్యపాదమునకు గణవిభజన చేసి యతిని గుర్తించి ఏ పద్యపాదమో తెల్పండి.** **(1x4=4)**

43. తమ్ముని గూడి పుణ్యగుణ ధాముడు రాముడు వచ్చి మాల్యవం!

**X. క్రింది వానిలో అలంకారాన్ని గుర్తించండి.** **(1x4=4)**

44. అడుగులు తడబడ బుడుతడు నడిచెను

**XI. క్రింది వానిలో ఒకదానిని గూర్చి లేఖ రాయండి.** **(1x5=5)**

45. అధికారికి లేఖ రాయండి.

46. తల్లిదండ్రులకు లేఖ రాయండి.

**XII. క్రింది వానిలో ఒకదానిని గూర్చి రాయండి.** **(1x5=5)**

47. కెంపేగౌడ బాల్యం గురించి రాయండి.

48. బెంగళూరు నగర గొప్పదనాన్ని గురించి రాయండి.

**XIII. క్రింది వానిలో ఒకదానిని గూర్చి వ్యాసం రాయండి.** **(1x5=5)**

49. ఆధునిక విజ్ఞాన శాస్త్ర ప్రయోజనము.

50. నిరుద్యోగ సమస్య.

**********

aglasem